క్లుప్తంగా...

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



పరీక్షలు చేస్తున్న వైద్యులు

మేడ్చల్: మల్లారెడ్డి హెల్త్ సిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహరెడ్డి ప్రారంభించారు. శిబిరంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీవాస్‌రెడ్డి, కాడే మహేష్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఉమా నాగరాజు, హరికృష్ణయాదవ్, శివకుమార్‌యాదవ్, తుడుం గణేష్, సాయికుమార్, కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ అలీ, గీత, మున్సిపల్ అధికారులు విజయలక్ష్మీ,లక్ష్మీ, శ్రీదేవి, రాంచందర్, శంకర్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగిపై వేటు

పోచారం: మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి సుమన్‌ను విధుల నుంచి తొలగించినట్లు కమిషనర్ సురేష్ తెలిపారు. బ్యాంకులో నగదు జమ చేయడంలో జాప్యం జరుగుతుండటంతో సస్పెండ్ చేసినట్లు చెప్పారు. పాలకవర్గంలోని కీలక వ్యక్తి ఫిర్యాదుతో మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సుమన్‌పై వేటు పడటం గమనార్హం.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని బాలాజీనగర్ నివాసి ఆదిల్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పావనీయాదవ్ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. పేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సాదిక్, వాజిత్, జహంగీర్, ఫయూమ్, చాన్, సాయికిరణ్ పాల్గొన్నారు.

గోధుమకుంటలో అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి

కీసర: గోధుమకుంట గ్రామంలోని వివిధ వార్డుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీ పరిధిలో కృష్ణానగర్ ఫేస్-2లోని పార్కు స్థలంలో రూ.5 లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనం, కృష్ణానగర్‌ఫేస్-3లో రూ.2 లక్షల ఎంపీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మంచాల కిరణ్‌జ్యోతిప్రవీణ్, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భూమి కొనుగోలు చేసి ఫంక్షన్ హాల్ నిర్మించా..

జేకే ఫంక్షన్ హాల్ యజమాని జెడిగే రమేశ్



ఘట్‌కేసర్: కొనుగోలు చేసిన భూమిలో ప్రభుత్వ అనుమతి తీసుకొని 2015లో ఫంక్షన్ హాల్, ఇతర షెడ్లు నిర్మించానని జేకే ఫంక్షన్ హాల్ యజమాని జెడిగే రమేశ్‌యాదవ్ అన్నారు. కొర్రెముల్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోర్టు కేసులో ఓడిన భూమిని కొనుగోలు చేయాలని, భూమి లేకున్నా ఆంజనేయులు అనే వ్యక్తి నాపై ఒత్తిడి తెస్తున్నాడని, నయీం గ్యాంగ్‌కు చెందిన పేరగోని సత్తయ్య అనే వ్యక్తి కిడ్నాప్ చేయాలని ఫంక్షన్ హాల్ చుట్టూ తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. నేను ఎవరీ భూమిని కబ్జా చేయలేదని, నరసింహ, వనజ, ఆంజనేయులు దగ్గర సర్వే నంబర్లు 335, 337, 338, 339, 340లోని 06.05 గుంటల భూమిని కొనుగోలు చేశానన్నారు. ఈ విషయమై స్థానిక పీఎస్‌లో ఆంజనేయులు, సత్తయ్యపై ఫిర్యాదు చేశానన్నారు.

ఎన్నికల బదిలీలకు వేళాయే..

- రెవెన్యూ శాఖలోనే అత్యధికంగా బదిలీలు
- అడిషనల్ కలెక్టర్, డీఆర్ఓ, ఇద్దరు ఆర్డీఓలు
- 17 మంది తహసీల్దార్లకు స్థానచలనంపై చర్చ
- మూడేళ్లు పూర్తయిన వారి బదిలీకి ప్రతిపాదనలు సిద్ధం
- సొంత జిల్లాకు చెందిన అధికారులపై కూడా కసరత్తు
- వారం రోజుల వ్యవధిలో ఉత్తర్వులు వస్తాయని చర్చ



సాక్షి, మేడ్చల్ జిల్లా: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ముందస్తు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా.. ఎన్నికల ప్రక్రియతో ప్రత్యక్ష సంబంధం ఉన్న రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్ విభాగాల్లో బదిలీలకు తాజాగా మార్గదర్శకాలను జారీచేసిన విషయం తెల్సిందే. ఇందుకోసం వివరాల సేకరణలో నిమగ్నమై జిల్లా అధికార యంత్రాంగం బదిలీల ప్రక్రియకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలుస్తోంది. జూలై నెలాఖరులోగా బదిలీల ప్రక్రియను పూర్తిచేయాలని ఉత్తర్వుల్లో ప్రస్తావించినా.. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ముగిసిన వెంటనే.. అంటే.. వారం రోజుల వ్యవధిలో బదిలీల ప్రక్రియకు ముహూర్తం మొదలయ్యే అవకాశమున్నట్లు జిల్లా అధికార వర్గాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయా శాఖల్లో ఎవరు బదిలీ అవుతారు? ఎవరికి మినహాయింపు ఉంటుందనే చర్చ జోరందుకుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన వచ్చే జనవరి 16తో ముగియనుంది. ఇప్పటికే ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రెండుచోట్ల ఓటు హక్కు కలిగిన వారితో పాటు ఒకే ఇంట్లో ఆరుగురు మించి ఓటర్లు ఉంటే వాటిని పరిశీలించేలా క్షేత్రస్థాయి పరిశీలన చేపడుతోంది. ఆగస్టు 2న ఓటరు ముసాయిదా జాబితా, అక్టోబర్ 4న తుది జాబితా ప్రచురించేందుకు ఇదివరకే షెడ్యూల్ ఖరారైంది. ఓటరు జాబితా రూపకల్పనలో కీలకంగా వ్యవహరించే కలెక్టర్ మొదలుకొని తహసీల్దార్ల వరకు ఎన్నికల్లో ప్రత్యక్ష పాత్ర పోషించనుండగా.. పోలీసు శాఖలో కూడా వివిధ స్థాయి అధికారి వరకు శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నికల ప్రక్రియను ముందుండి పర్యవేక్షిస్తుంటారు. కీలకంగా ఉన్న వీరంతా ఎక్కువకాలం ఒకేచోట పనిచేయడం ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధం, మూడేళ్ల సర్వీసు పూర్తిచేసిన వారితో పాటు సొంత జిల్లా వారు ఆయా జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించడం నిషిద్ధం. ఇటీవల జారీచేసిన మార్గదర్శకాల్లో, 2024 జనవరి 31వ తేదీ నాటికీ ఒకే జిల్లాలో మూడేళ్ల సర్వీసును పూర్తి చేసుకున్న వారెవరూ ఆ జిల్లాలో పనిచేయకూడదని స్పష్టంగా పేర్కొంది. సర్వీసుతో సంబంధం లేకుండా సొంత జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లలకు స్థానచలనం తప్పనిసరైంది.

రెవెన్యూలోనే అధికం

జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ఫిబ్రవరిలోనే బాధ్యతలు చేపట్టడం వల్ల వారి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సారథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశముంది. రెవెన్యూలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో సహా డీఆర్ఓ, ఇద్దరు ఆర్డీఓలు జిల్లా నుంచి బదిలీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. వీరందరి సర్వీసు ఇక్కడ మూడేళ్లు పూర్తవడంతో బదిలీ ఖాయమన్న చర్చ అధికార వర్గాల్లో జోరందుకోవడంతో పాటు వీరి స్థానంలో ఫలానా అధికారి వస్తున్నారనే చర్చ కూడా కలెక్టరేట్ వర్గాల్లో జరుగుతోంది. కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్ విభాగాలతో సహా మండలాల పరిధిలో మొత్తంగా 27 మంది తహసీల్దార్లు విధులు నిర్వహిస్తుండగా, ఇందులో 10 మంది మినహాయించి మిగతా 17 మంది బదిలీ కానున్నట్లు తెలుస్తోంది. అలాగే, జిల్లాకు చెందిన పలువురు రెవెన్యూ అధికారులు కూడా ఇతర జిల్లాలకు తరలివెళ్లాల్సి ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల నిర్వహణకు అనుభవజ్ఞులైన వారి అవసరం ఉంటుందని కలెక్టర్ భావిస్తే ఎన్నికల సంఘం అనుమతితో కొంతమందికి మినహాయింపు లభించవచ్చని ఆ వర్గాలు చెబుతున్నాయి. పదవి విరమణకు దగ్గరగా ఉన్న ఒకరిద్దరికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు లభించే అవకాశం లేకపోలేదు.

పంచాయతీరాజ్‌లోనూ..

ఈసారి కొత్తగా పంచాయతీరాజ్ విభాగం అధికారులకు కూడా బదిలీ ఉంటుందని తాజాగా వచ్చిన ఆదేశాలతో స్పష్టమవుతోంది. సొంత జిల్లావాసులతో పాటు మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన ఎంపీడీవో, ఎంపీవోల వివరాలు సైతం తమకు పంపాలని ఎన్నికల సంఘం ఆదేశించగా, ఆ వివరాల సేకరణలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. జిల్లాలో జిల్లా పరిషత్, ఎంపీడీవో కార్యాలయాల్లో కొందరు అధికారులు సొంత జిల్లావారే విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరి వీరిని కదిలిస్తారా? ఇక్కడే అదనపు విధులు కేటాయిస్తారా అనేది తెలియాల్సి ఉంది.

బీఆర్ఎస్ హయాంలోనే జవహర్‌నగర్ అభివృద్ధి



భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ నవీన్‌కుమార్

డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ జమాల్‌పూర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించే భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జవహర్‌నగర్ అభివృద్ధి చెందుతోందన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్న బాలరాజు, డివిజన్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు నర్సింహ, శ్రీమన్, కృష్ణయాదవ్, బాబు, శివ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్



ఒలంపిక్ రన్‌లో విద్యార్థులు



జ్యోతితో పరుగులు తీస్తున్న విద్యార్థులు

మేడ్చల్‌రూరల్: మండలంలోని మునీరాబాద్ గ్రామంలో అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కన్వినర్ లవకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 14 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మునీరాబాద్ గ్రామంలోని ఎస్‌కేఎమ్ పాఠశాల వద్ద రన్ ప్రారంభించి గ్రామంలోని క్రీడాప్రాంగణం వరకు 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మల్లారెడ్డి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి బలరామారావు, గ్రామ సర్పంచ్ గణేశ్, భారత్ వికాస్ అధ్యక్షుడు నరేంద్ర కృష్ణ, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, పీఈటీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10 తలల కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



మేడ్చల్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్: సీఎం కేసీఆర్ చేసిన పది మోసాలకు నిరసనగా కాంగ్రెస్ చేపట్టిన 10 తలల సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను మేడ్చల్‌లో కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. జాతీయ రహదారిపై దిష్టిబొమ్మతో పెద్దసంఖ్యలో నాయకులు ఊరేగింపు నిర్వహించి వివేకానంద విగ్రహం వద్ద 10 తలల సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, మండల, మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు తొత్తులుగా అధికారులు



లక్ష్మాపూర్‌లో దిమ్మెను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

శామీర్‌పేట్: మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కాంగ్రెస్ పార్టీ దిమ్మెను గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. అధికారులు బీఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ఉద్దేశ్యపూర్వకంగానే దిమ్మెను తొలగించారని కాంగ్రెస్ పార్టీ మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు నర్సింహులు, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. కాగా ప్రజలకు అసౌకర్యం కలిగేలా ఉందని, గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారని, దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది దిమ్మెను తొలగించారని గ్రామసర్పంచ్ ఆంజనేయులు తెలిపారు.

మోదీ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు



అంకుషాపూర్‌లో ప్రచారం చేస్తున్న ప్రవీణ్‌రావు, సుధాకర్

మేడ్చల్: బీజేపీ చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మేడ్చల్ మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో బీజేపీ నాయకులు గురువారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో బీజేపీ సాధించిన విజయాలు, ప్రజలకు ప్రభుత్వం అందించిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచయ్య నాయకులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని పలు బూత్‌లలో బీజేపీ అసెంబ్లీ కన్వినర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ అమరం సరస్వతి, బూత్ అధ్యక్షుడు వెంకట్, నాయకులు గడపగడపకూ వెళ్లి కరపత్రాలు పంచారు. కండ్లకోయలో కౌన్సిలర్ హంసరాణి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు క్రిష్ణగౌడ్, నాయకులు అర్జున్, రాజు, ప్రభాకర్, రవీందర్‌గౌడ్, నవనీత, సురేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఘట్‌కేసర్: బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని పార్టీ మండల అధ్యక్షుడు చలువాదీ ప్రవీణ్‌రావు అన్నారు. బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం అవుషాపూర్‌లో బీజేపీ సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికీ ప్రచారం చేశారు. బూత్ అధ్యక్షుడు సుధాకర్, సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, విజయ్, అశోక్, అనిల్, వినోద్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



గౌడవెల్లిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి



గుండ్లపోచంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



అమరవీరుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న జాయింట్ కలెక్టర్ నర్సింహరెడ్డి



మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు, అధికారులు

మేడ్చల్: తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాలు వెలకట్టలేనివని పలువురు వక్తలు అన్నారు. అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమరుల తల్లిదండ్రులను జాయింట్ కలెక్టర్ నర్సింహారెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమర వీరుల త్యాగాలను కొనియాడారు. జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పాల్గొన్నారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో అమరుల ఫొటోలు ఏర్పాటు చేసి నేతలు, అధికారులు నివాళులర్పించారు. అనంతరం వారి త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహరెడ్డి, ఎంపీడీఓ పద్మావతి, కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



కీసరలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ తదితరులు



ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో నివాళులర్పిస్తున్న చైర్ పర్సన్ పావనీయాదవ్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి



జవహర్‌నగర్‌లో అమరులకు నివాళులర్పిస్తున్న మేయర్ కావ్య, కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో..



మూడుచింతలపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి



నాగారంలో నివాళులర్పిస్తూ..



ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ అరుణ

మృతుల కుటుంబాలకు అండ

ఘట్‌కేసర్: అవుషాపూర్, ఎదులాబాద్‌లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్ట్ అండగా నిలిచింది. అవుషాపూర్‌లో మృతి చెందిన పొన్నమ్మ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి గురువారం పరామర్శించి సొంత డబ్బు రూ.5 వేలు, మల్లారెడ్డి ట్రస్ట్ నిధులు రూ.5 వేలను అందజేశారు. ఎదులాబాద్‌లో మృతి చెందిన చంద్రమ్మ, కృష్ణ, రాములు, సాయిలు, భాగ్యమ్మ కుటుంబ సభ్యులను గురువారం ఉప సర్పంచ్ లింగేశ్వర్‌రావు, టీఆర్ఎస్ స్థానిక శాఖ అధ్యక్షుడు శంకర్, మాజీ ఎంపీటీసీ రవి రూ.5 వేల చొప్పున అందజేశారు. రైతు బంధు జిల్లా సభ్యుడు భిక్షపతిగౌడ్, ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, వీరేశం, దయాకర్‌రెడ్డి, నాగరాజు, బాలరాజ్, శ్యామ్, రాంచందర్, వేణు ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న కొండల్‌రెడ్డి, ఐలయ్యయాదవ్, గోపాల్‌రెడ్డి